క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అచ్చంపేట: నియోజకవర్గంలో ఈ నెల 21న శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ ఆంజనేయులు శుక్రవారం తెలిపారు. 132 కేవీ లైన్ మరమ్మతు కారణంగా అచ్చంపేట, లింగాల, బల్మూర్, అమ్రాబాద్, ఉప్పునుంతల, పదర మండలాల పరిధిలోని అన్ని 33/11 కేవీ సబ్ స్టేషన్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రొసీడింగ్స్ పంపిణీ

ఉప్పునుంతల: మండలంలోని గ్రామ పంచాయతీల్లో శుక్రవారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద రూ.500లకే సిలిండర్‌కు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను పంచాయతీ కార్యదర్శులు, వీబీకేల సహకారంతో గ్రామాల్లో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలో తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లో ఉన్న గ్యాస్ సిలిండర్ల లబ్ధిదారులందరికీ ఈ పథకం వర్తిస్తుందని ఎంపీడీఓ మోహన్‌లాల్ తెలిపారు.

బీజేపీని బలోపేతం చేద్దాం



కల్వకుర్తిరూరల్: బీజేపీని బలోపేతం చేద్దామని పార్టీ జిల్లా సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి మాచన్నగారి నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జి ముఖ్య నాయకులతో సభ్యత్వ నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్క శక్తికేంద్ర ఇన్‌చార్జిలు సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. కార్యక్రమంలో సభ్యత్వ నమోదు కన్వీనర్ నీరుకంటి రాఘవేందర్‌గౌడ్, కృష్ణగౌడ్, మాజీ జెడ్పీటీసీ హరిప్రసాద్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్, పట్టణాధ్యక్షుడు నర్సింహా, మండల అధ్యక్షుడు సురేందర్‌గౌడ్, నాయకులు బండెల రామచంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యర్థాల తొలగింపు

కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రకుంటలో వినాయకుడి నిమజ్జనం సందర్భంగా ఏర్పడిన వ్యర్థాలను మున్సిపల్ సిబ్బంది తొలగిస్తున్నారు. శుక్రవారం వరకు వ్యర్థాల తొలగింపు 95 శాతం వరకు పూర్తయ్యిందని మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ తెలిపారు. త్వరలో పనులు పూర్తి చేస్తామని వివరించారు.

పౌష్టికాహారంపై అవగాహన

బల్మూర్: మండలంలోని వీరంరాజ్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ మాసోత్సవాల సందర్భంగా పౌష్టికాహారంపై సీడీపీఓ దమయంతి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాఘవులు, అంగన్‌వాడీ టీచర్ భారతి, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వద్దు

కోడేరు: ఉపాధ్యాయులు విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని ఎంఈఓ భాస్కర్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని రాజాపూర్, తాగూరు తండా, నార్యనాయక్ తండా, మూలమడత తండా, ఎర్రన్నబావి తండా, నాగులపల్లి తండా, నాగులపల్లి పాఠశాలలను ఆయన సందర్శించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల రిజిస్టర్లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జెండావిష్కరణ

కోడేరు: మండల కేంద్రంలోని బస్టాండ్‌లో సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి పర్వతాలు ఆవిష్కరించారు. అనంతరం నూతన కార్యదర్శులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నర్సింహ, రవి, భగత్‌సింగ్, లెనిన్, వెంకటయ్య పాల్గొన్నారు.

నిలిచిన ఆన్‌లైన్ సేవలు

పెద్దకొత్తపల్లి: పట్టణంలో 20 రోజుల నుంచి మీ సేవ, ధరణి ఆన్‌లైన్ సేవలు నిలిచిపోవడంతో రైతులు, విద్యార్థులు ఇబ్బందులు పడతున్నారు. విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం, రైతులు భూముల రిజిస్ట్రేషన్ కోసం అవస్థలు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్‌లో మార్పు చేసేందుకు ఆన్‌లైన్ సేవలు నిలిపివేశారు. దీంతో గతంలో రిజిస్ట్రేషన్ల కోసం స్లాట్ బుక్ చేసుకున్న రైతులు ఆన్‌లైన్ సేవల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఆన్‌లైన్ సేవలు వెంటనే పునరుద్ధరించాలని రైతులు, విద్యార్థులు కోరుతున్నారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన మాజీ సర్పంచ్

మన్ననూర్: ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టు పనులను పరిశీలించేందుకు అచ్చంపేట మండలం మన్నెవారిపల్లెకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను శుక్రవారం వటువర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చత్రునాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. విద్యుత్ సమస్యను వివరించారు.

ముమ్మరంగా స్వచ్ఛత హీ సేవ



కొల్లాపూర్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళా సంఘాల సభ్యులు



నాగర్‌కర్నూల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు

నాగర్‌కర్నూల్: పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నామని మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు కోరారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు రోగాలబారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ సలాం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళి, కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సిబ్బందితో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ తడి, పొడి చెత్తను ఆటోల్లో వేయాలని కోరారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

లింగాల: మండలంలోని పద్మన్నపల్లిలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఆంజనేయులు మాట్లాడుతూ నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్‌ఎం పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తాడూరు: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని విండో చైర్మన్ కాయితీ రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం కార్యాలయంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 813 మందికి రుణమాఫీకి అర్హత ఉండగా వారికి సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి అందజేశామన్నారు. రూ.2 లక్షల రుణమాఫీలో 393 మంది రైతులకు రూ.1.71 కోట్లకు పైగా చెల్లించినట్లు పేర్కొన్నారు. 61 మందికి రూ. 45 లక్షల పంట రుణాలు అందజేశామన్నారు. రైతులకు 832.95 మెట్రిక్ టన్నుల యూరియా, 98 మెట్రిక్ టన్నుల డీఏపీ, 36 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందజేశామన్నారు. 32807. 60 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.

హామీలను నెరవేర్చాలి

చారకొండ: ఎన్నికల ముందు వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వికలాంగుల సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి కావలి వెంకటయ్య శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. వెంటనే వికలాంగులకు రూ.6 వేలు ఇవ్వాలని పేర్కొన్నారు.

అక్రమ కట్టడాలను తొలగించాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని కేసరి సముద్రం చెరువులో చేపట్టిన అక్రమ కట్టడాలను తొలగించాలని బీఎంపీ పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి గడ్డం విజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చెరువు పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కొంత మంది అధికారాన్ని అడ్డంపెట్టుకుని చెరువులో అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. అంతేకాకుండా నాగనూలు నాగసముద్రం చెరువు ఆక్రమణకు గురయ్యిందన్నారు. నరేందర్, నాయకులు కల్మూరి శేఖర్, రాములు, రాత్లావత్ ఉస్సేన్, బోనాసి గణేష్, ఎత్తపు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



చారకొండ: మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం ఆర్‌బీఎస్‌కే కల్వకుర్తి ఆధ్వర్యంలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌బీఎస్‌కే మెడికల్ అధికారి రమణ కుమార్ మట్లాడుతూ మొత్తం 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఓ మంజుల, ఏఎన్‌ఎం పుణ్యవతి, ఏఎన్‌ఎం లక్ష్మి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రయాణికులతో గౌరవంగా మెలగాలి



కొల్లాపూర్: ఆర్టీసీ బస్సులో ప్రయాణించే వారితో ఉద్యోగులు గౌరవంగా మెలగాలని డిపో మేనేజర్ ఉమాశంకర్ సూచించారు. శుక్రవారం కొల్లాపూర్ ఆర్టీసీ డిపోలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ ఏర్పాటు చేశారు. కండక్టర్లకు, డ్రైవర్లకు నగదు ప్రోత్సాహకాలు. ప్రశంసాపత్రాలు అందించారు. వెంకటేశ్వర్లు, నజీర్, ప్రభాకర్ తదితరులున్నారు.

డిగ్రీ కళాశాలలో స్వాగత వేడుకలు

కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలికారు. విద్యార్థులు నృత్యాలు చేస్తూ అలరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, అధ్యాపకులు ఉన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి



తెలకపల్లి: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో రెండు రోజుల పాటు కొనసాగిన మండల స్థాయి 68వ ఎస్‌జీఎఫ్ స్కూల్ గేమ్స్ శుక్రవారం ముగిసాయి. అండర్-14, అండర్ -17 విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన నాయకులు

తాడూరు: తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కిరణ్మయిని శుక్రవారం మండలానికి చెందిన దళిత నాయకులు అభి, ఐతోల్ లక్ష్మయ్య, కొట్ర బాలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పలు సమస్యలను తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు.

అదుపుతప్పిన కారు

నాగర్‌కర్నూల్ క్రైం: ప్రమాదవశాత్తు కారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకువెళ్లిన ఘటన మండలంలోని తూడుకుర్తి గ్రామ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ నుంచి తూడుకుర్తి వెళ్తున్న కారుకు అకస్మాత్తుగా కుక్క అడ్డురావడంతో తప్పించబోయి పొలాల్లోకి దూసుకెళ్లింది. కారులో ప్రయాణిస్తున్న వారు సురక్షితంగా బయటపడ్డారు. ఎస్‌ఐ గోవర్ధన్‌ను వివరణ కోరగా కారులో ఉన్న వారి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

చైర్మన్‌కు సన్మానం

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాల విజయ డెయిరీ చైర్మన్‌గా శ్రీశైలం శుక్రవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను బీఆర్‌ఎస్ నాయకులు తలసాని కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో మల్లేష్, లింగం, కిషోర్, మదన్‌మోహన్‌రావు ఉన్నారు.

ప్లాస్టిక్ వస్తువులు విక్రయిస్తే కఠిన చర్యలు



మన్ననూర్: ప్లాస్టిక్ విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్‌ఎస్‌ఓలు శ్రీకాంత్, శివప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం మన్ననూర్‌లోని హోటళ్లు, దుకాణాలతో పాటు అటవీ పరివాహక ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేశారు. ప్లాస్టిక్ నిషేధంపై కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. ఎవరైన దుకాణదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బీట్ ఆఫీసర్లు ఆనంద్, రమేష్, మధు, హాజీబాబ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు బాలుడి అప్పగింత

వెల్దండ: మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన విద్యార్థి దువ్వాసి సంతోష్ శుక్రవారం ఉదయం స్కూల్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. స్కూల్‌కు వెళ్లకపోవడంతో పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. దీంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురై గ్రామంలో ఎక్కడ వెతికిన ఆచూకీ లభించలేదు. ఈ విషయాన్ని వెల్దండ పోలీసులకు సమాచారం అందించారు. బాలుడు అదృశ్యం అయినట్లు సోషల్‌మీడియాల్ వైరల్ అయ్యింది. పాఠశాల ముగిసే సమయానికి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద బాలుడు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఘటన స్థలానికి ఎస్‌ఐ కురుమూర్తి చేరుకొని బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు.

ఆరోగ్యమిత్రల నిరసన

నాగర్‌కర్నూల్‌రూరల్: సమస్యలు పరిష్కరించాలని ఆరోగ్య మిత్రల జిల్లా అధ్యక్షుడు కుర్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 45 ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్య మిత్రలు సేవలందిస్తున్నారన్నారు. సంఘం నాయకులు బంగారయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పొదిల రామయ్య, నాయకులు మహేష్, పరశురాములు, శ్రీశైలం, నర్సింహా, లక్ష్మయ్య, రామానుజం, వెంకటేష్, జయమ్మ, యాదమ్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి సరఫరాపై సమీక్ష



కొల్లాపూర్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మిషన్ భగీరథ నీటి సరఫరాపై శుక్రవారం చైర్‌పర్సన్ మేకల రమ్యనాగరాజు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈఈ విజయ్‌భాస్కర్‌తో పాటు ఏఈలు, మిషన్‌భగీరథ కాంట్రాక్టర్ హాజరయ్యారు. పట్టణానికి తాగునీటి సప్లయ్ చేసే పైప్‌లైన్లు, నీటి ట్యాంకుల నిర్వహణ అంశాలపై వారు చర్చించారు. పైప్‌లైన్ లేని ప్రాంతాలు, నల్లా కలెక్షన్లు లేని ప్రాంతాల గూర్చి పలువురు కౌన్సిలర్లు అధికారులకు వివరించారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు అందేలా చూడాలని వారు కోరారు. సమీక్ష అనంతరం సింగోటంలో ఓవర్ హెడ్ ట్యాంకును వారు అధికారులతో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ పరిశీలించారు. కమిషనర్ శ్రీనివాసన్, కౌన్సిలర్లు రహీంపాషా, శ్రీదేవి గౌతంగౌడ్, శిరీష కిరణ్‌యాదవ్, నయూమ్, కర్నె అలివేల, నాయకులు వేణుగోపాల్‌యాదవ్ ఉన్నారు.

బై బై వినాయక



వెల్దండ: మండలంలోని కొట్రలో జై శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడిని శుక్రవారం నిమజ్జనం చేశారు. అంతకుముందు గ్రామానికి చెందిన కాయితి సుధీర్ రూ.40,116 మొదటి లడ్డును, చలమల వెంకటయ్య రూ.24,116 రెండో లడ్డును వేలం పాటలో దక్కించుకున్నారు. అనంతరం భజన పాటలు, ఆటపాటలతో ఊరేగింపుగా వెళ్లి సమీపంలోని చెరువులో గణనాథుడి నిమజ్జనం చేశారు. రవీందర్‌యాదవ్, తిరుపతిగౌడ్, అరవింద్, శివయాదవ్, సాయిరామ్, సాయి, శివ, అర్షిత్ తదితరులు ఉన్నారు.

చారకొండ: మండలంలోని జూపల్లిలో భగత్‌సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను గ్రామానికి చెందిన ఎస్‌జేవై ట్రేడర్స్ నకినమోని కార్తీక్ యాదవ్ రూ.53 వేలకు మొదటి లడ్డును, రెండో లడ్డును బాదం రాము రూ. 33 వేలకు దక్కించుకున్నారు. అనంతరం యూత్ సభ్యులు గణనాథుని నిమజ్జనం నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు రాజు యాదవ్, శ్రీకాంత్, శివ, శ్రీకాంత్, ఆనంద్, శ్రీను, శ్రీపతి, అల్లాజి తదితరులు ఉన్నారు.

మాజీ డీజీపీ పరామర్శ



పెద్దకొత్తపల్లి: వెన్నచర్ల గ్రామానికి చెందిన బాలగౌడ్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందడంతో కర్ణాటక మాజీ డీజీపీ పుట్టపాగ రవీంద్రనాథ్ శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సత్యం, చిన్నయ్య, మాజీ ఎంపీటీసీ రవికుమార్, కొండల్ రావు, వెంకటయ్య గౌడ్, రాకేష్‌గౌడ్, చంద్రశేఖర్, శివగౌడ్, సత్యానారాయణగౌడ్, శ్రీధర్‌గౌడ్, న్యాయవాది రాజశేఖర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి..

కల్వకుర్తిరూరల్: మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎల్లయ్య మృతిచెందడంతో బాధిత కుటుంబాన్ని శుక్రవారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ పరామర్శించారు. గణేష్, కిషోర్, నరేష్‌గౌడ్, బుచ్చిబాబు, నాగరాజు, కృష్ణ, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

రికార్డుల తనిఖీ



తాడూరు: మండలంలోని యాదిరెడ్డిపల్లి, గుంతకోడూరు గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలను ఎంపీడీఓ బ్రహ్మచారి సందర్శించారు. గ్రామ పంచాయతీలోని రికార్డులను తనిఖీ చేశారు. స్వచ్ఛత హీ సేవపై నిర్లక్ష్యం వహించొద్దని కార్యదర్శులకు సూచించారు.

పాఠశాలకు చేయూత

కల్వకుర్తిరూరల్: మండలంలోని ముకురాల పాఠశాల విద్యార్థులకు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో రీజియన్ చైర్మన్ జూలూరి సత్యం నోట్‌బుక్కులు, ఇతర సామాగ్రిని అందజేశారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని రీజియన్ చైర్మన్ సత్యనారాయణ కోరారు. గ్రామానికి చెందిన వాసవీ క్లబ్ డిస్టిక్ ఆఫీసర్ ఇరువెంటి రమేష్ కంప్యూటర్‌ను వితరణ చేశారు. సంతోష్, శ్రీనివాస్, ఆంజనేయులు, అశోక్‌కుమార్, హెచ్‌ఎం రామేశ్వర్ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం: కేసు నమోదు

నాగర్‌కర్నూల్ క్రైం: వ్యక్తి అదృశ్యమైన ఘటనలో కేసు నమోదు చేసినట్లు పట్టణ రెండో ఎస్‌ఐ రమాదేవి శుక్రవారం తెలిపారు. జిల్లా కేంద్రానికి చెందిన కురుమూర్తి ఈనెల 19న ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లాడు. ఎంత వెతికిన ఆచూకి తెలియకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో కురుమూర్తి భార్య పుష్ప ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

1న కాటన్‌మిల్లు సంఘం ఎన్నికలు

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాల గ్రామ పంచాయతీ పరిధిలోని సూర్యలత కాటన్‌మిల్లు గుర్తింపు సంఘానికి అక్టోబర్ 1న ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర కార్మిక శాఖ అధికారి శ్యాంసుందర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని కార్మిక శాఖ కార్యాలయానికి గుర్తింపు సంఘం ఎన్నికల కోసం కార్మిక సంఘం నాయకులు సూర్యప్రకాశ్‌రావు, ఆనంద్‌కుమార్‌ల సమక్షంలో అధికారులు చర్చించి ఎన్నికల తేదీని ప్రకటించారు.

ఆర్‌ఎంపీపై నిర్భయ చట్టం కింద కేసు

నాగర్‌కర్నూల్ క్రైం: మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన న్యూ లైఫ్ ఆస్పత్రి యజమాని ఆర్‌ఎంపీ మహమ్మద్ సమీపై నిర్భయ చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సీఐ కనకయ్య తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 18న తాడూరు మండలం యాత్మతాపూర్ గ్రామానికి చెందిన వివాహితను ఆర్‌ఎంపీ లైంగికంగా వేధించినట్లు మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఆర్‌ఎంపీ వైద్యుడు సమీపై గతంలో కూడా పలు ఆరోపణలు ఉన్నట్లు తెలిపారు.

పాలబిల్లులు చెల్లించాలని ఎమ్మెల్యేకు వినతి



కల్వకుర్తి: పెండింగ్‌లో ఉన్న పాలబిల్లులు చెల్లించాలని కోరుతూ అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణకు కాంగ్రెస్ నాయకులు వినతిని అందజేశారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి సమస్యలను వివరించారు. దాణాను సక్రమంగా సరఫరా చేయాలని కోరారు. విజయ్‌కుమార్ రెడ్డి, శేఖర్‌రెడ్డిలు ఉన్నారు.

ఎంపీడీఓకు..

పెద్దకొత్తపల్లి: మండలంలోని మరికల్ 9వ వార్డులో ఉన్న ఓటర్లకు ఎనిమిదో వార్డులోకి మార్చారని తిరిగి యథావిధిగా తొమ్మిదో వార్డులో ఉంచాలని కోరుతూ శుక్రవారం ఎంపీడీఓ నాగేందర్‌కు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య వినతి పత్రం అందజేశారు. 87 మంది ఓటర్లను బదిలీ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు యాదగిరి, నారాయణ, ఇమామ్‌గౌడ్ పాల్గొన్నారు.

డీఏఓకు..

నాగర్‌కర్నూల్‌రూరల్: ఏఈఓల సమస్యలను పరిష్కరించాలని ఏఈఓల సంఘం నాయకులు శుక్రవారం డీఏఓకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో 5-6 రెవెన్యూ గ్రామాలకు, 6500 ఎకరాల భూమికి ఒక ఏఈఓను మాత్రమే నియమించడంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని వివరించారు. కార్యక్రమంలో పలువురు ఏఈఓల సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగంలో చేర్చాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: బంజార భాష గోర్‌బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్డ్‌లో చేర్చాలని బంజారా రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో గోర్‌బోలిని మాట్లాడే వారు 14 కోట్ల బంజారాలు ఉన్నారన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాంచందర్ నాయక్, చిన్నికృష్ణ నాయక్, మాన్య నాయక్, కిషన్ నాయక్, దీప్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీఓ డివిజన్ కమిటీ ప్రమాణ స్వీకారం

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం టీఎన్‌జీఓ డివిజన్ కమిటీ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అధ్యక్షుడిగా సురేష్‌గౌడ్, కార్యదర్శిగా ప్రమోద్‌తో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ నాన్‌గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బావండ్ల వెంకటేష్, కల్వకుర్తి ఎంపీడీఓ వెంకట్రాములు, మురళీధర్‌రెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కూల్‌డ్రింక్స్ దుకాణాల్లో చోరీ

వెల్దండ: మండల కేంద్రంలోని వైన్స్‌షాపుల వద్ద ఉన్న రెండు కూల్‌డ్రింక్స్ దుకాణాల్లో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పిల్లి శివ, కుషలు వైన్స్‌షాపుల వద్ద కూల్‌డ్రింక్స్ దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. శివ దుకాణంలో రూ.8 వేలు విలువ చేసే సిగరేట్లు, రూ.8వేల నగదు, అదే విధంగా కుష దుకాణంలో రూ. 20వేలు విలువ చేసే సిగరేట్లు, రూ. 5వేల నగదును ఎత్తుకెళ్లారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

భూములను కాపాడాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్, నాయకులు రవీందర్‌గౌడ్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, నిరంజన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సాయిచంద్‌కు ఘన నివాళి



ఊర్కొండలో సాయిచంద్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

వెల్దండ: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రముఖ గాయకుడు సాయిచంద్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, నిరంజన్, బాలస్వామి, ప్రభాకర్, లింగంముదిరాజ్, ఆనంద్, అశోక్, హన్మంత్‌నాయక్, అమర్‌సింగ్, కొండల్ యాదవ్, చంద్రశేఖర్, శ్రీనివాసులు ఉన్నారు.

ఊర్కొండ: మండల కేంద్రంలో నిర్వహించిన సాయిచంద్ జయంతి వేడుకల్లో ఆయన సతీమణి రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ రజిని హాజరయ్యారు. సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ధ్యానంతో ప్రశాంతత



దోమలపెంట: ధ్యానంతో ప్రశాంతత కలుగుతుందని హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ శిక్షకుడు రఘుకరణం అన్నారు. శుక్రవారం భూగర్భకేంద్రంలోని కాన్ఫరెన్స్‌హాల్, ఈగలపెంటలోని జెన్‌కో ఉద్యోగుల నివాస కాలనీలోని జిమ్ భవనంలో ధ్యానంపై అవగాహన కల్పించారు. శ్రీశైలం ఎడమగట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న ఇంజినీర్లు, ఉద్యోగులు, ఆర్టిజియన్లు ఒత్తిడిని జయించాలన్నారు. ఈగలపెంటలోని డీఏవీ ఆంగ్ల పాఠశాలలో హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యానం శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సీఈ రామసుబ్బారెడ్డి, ఎస్‌ఈలు రవీంద్ర కుమార్, ఆదినారాయణ, డీఈ శ్రీకుమార్‌గౌడ్, ప్రిన్సిపాల్ జె.ప్రసాద్, ఎస్‌ఎఫ్ఓ మల్లికార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.